http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 5 ఏప్రిల్ 2025


పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



అగ్నిధార స్పెషల్ రిపోర్ట్

# న్యాయమా నీవెక్కడ?

“సామాన్య బాధితుడు”
న్యాయమా నీవెక్కడ...
అన్యాయమా నీవిక్కడ... న్యాయ చట్ట సభలలోన
పేదసాదా జనములోన... పరుల మేలు కోరే నీవు
పైసకు అమ్ముడు పోతివా... న్యాయమా నీవెక్కడ
అన్యాయమా నీవు ఇక్కడ...



## పెద్ద” మనుషులు “చిన్న” మనసులు

## పెద్దమనుషుల ముసుగులో చట్ట వ్యతిరేక పనులు.

- న్యాయాన్ని అన్యాయం చేస్తాం... గొంతు చించుకొని గగోలు పెడతాం
- అన్యాయాన్ని న్యాయం చేస్తాం... పంచాయతీ చెబితే పైసలు తీసుకుంటాం.
- ఏమి లేకుంటే బియ్యం బస్తాలు తీసుకుంటాం... మద్యం తాగుతాం మాంసాలు తింటాం.
- ఆదివారం వస్తే ఇంటికి చికెన్ తెప్పించుకుంటాం.
- అంతా మా ఇష్టం... పదేండ్లైన పంచాయతీ తెంపము.
- డిపాజిట్లు పెట్టిస్తాం.. దౌర్జన్యం చేసేస్తాం... పంచాయతీ వినకుంటే పరువు తీస్తాం.
- పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టిస్తాం... సెటిల్మెంట్ లో సిద్ధహస్తులం.
- పైసలిస్తేనే పంచాయతీకి కదులుతాం... చట్టానికే సవాలు విసురుతాం.
- పచ్చని పల్లెల్లో అశాంతి రేపుతాం.

చేగొండ రవికుమార్ యాదవ్
అగ్నిధారన్యూస్ పెద్దపల్లి క్రైమ్

పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో కొందరు పెద్దమనుషులుగా చలామణి అవుతున్న వారిని దృష్టిలో పెట్టుకొని అగ్నిధార అందిస్తున్న ప్రత్యేక కథనం.. ఈ కథనం ఒక గ్రామానికో ఒక మండలానికో మాత్రమే పరిమితమైన విషయం కాదు జిల్లాలోనీ 267 గ్రామపంచాయతీలలో -మిగతా3లో

### టీజీపీఎస్సీ... గ్రూప్ 1 నియామకాలకు

# లైన్ క్లియర్

- తెలంగాణలో గ్రూప్-1 నియామకాలకు తొలగిన అడ్డంకి
- జీఓ 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- జీఓ 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ అత్యున్నత న్యాయస్థానానికి గ్రూప్ 1 అభ్యర్థులు
- తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసిన వైనం

ఢిల్లీ

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. జీవో 29పై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఇప్పటికే జనరల్ ర్యాంకింగ్ జాబితా టీజీపీఎస్సీ విడుదల చేసింది. త్వరలో టీజీపీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనుంది. కాగా, దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 28న తెలంగాణ ప్రభుత్వం జీఓ 29ను జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో గ్రూప్-1 - మిగతా3లో





### డీఎంకే సర్కార్‌కు

# ఎదురుదెబ్బ

- నీట్ పరీక్ష నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలని తమిళనాడు చేసిన అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరణ
- నీట్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ఎప్పటి నుంచో పోరాటం చేస్తోంది.
- దక్షిణ రాష్ట్రం మరోసారి అవమానానికి గురైంది
- “కేంద్రం తమిళనాడు అభ్యర్థనను తిరస్కరించవచ్చు
- కానీ, మన పోరాటం మాత్రం ఆగదు
- న్యాయ నిపుణులపై చర్చించి ఈ నిర్ణయాన్ని సవాల్ చేసే అంశం పరిశీలిస్తాం

### నిరుద్యోగులకు

# అండగా ఉంటాం

- వారికి ఉద్యోగాలు కల్పిస్తేనే తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం
- స్వయం ఉపాధి పథకాలకు 9 వేల కోట్లు కేటాయించాం
- వైటిపిఎస్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





హైదరాబాద్

నిరుద్యోగ యువతీ యువకుల ఆశల నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాద్ సైబర్ గార్డెన్ లో శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, హౌస్ కీపర్స్ తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థిక శాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ కు నియామక పత్రాలను - మిగతా3లో

### తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో

# ఆ నలుగురు

- ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న కె.అన్నామలై కీలక వ్యాఖ్యలు చేయడంతో ఆయన స్థానంలో ఎవరికి పార్టీ అధ్యక్షుడి పగ్గాలు అప్పగించనున్నారనే ఊహాగానాలు



- ఈనెల 8-10 తేదీల మధ్య కొత్త నేతను పార్టీ అధిష్టానం ఎన్నుకునే అవకాశం

# విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామి

- ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది
- విద్యాశాఖపై సమీక్ష.. సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమంటూ స్పష్టం
- క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలి
- అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలి
- విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలి



హైదరాబాద్

రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. శుక్రవారం ఆయన విద్యా శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమంటూ స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని, అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం సూచించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను - మిగతా3లో

# తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో ఆ నలుగురు



**చెన్నై:** తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో తాను లేనంటూ ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న కె.అన్నామలై కీలక వ్యాఖ్యలు చేయడంతో ఆయన స్థానంలో ఎవరికి పార్టీ అధ్యక్షుడి పగ్గాలు అప్పగించనున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈనెల 8-10 తేదీల మధ్య కొత్త నేతను పార్టీ అధిష్టానం ఎన్నుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. సామాజిక వర్గం, పార్టీ పట్ల విధేయత వంటివి సహజంగానే పరిగణనలోకి తీసుకుంటారు. ఈ క్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో నాలుగు పేర్లు ప్రమఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో తమిళిసై సౌందరరాజన్, నైనార్ నాగేంద్రన్, ఎల్.మురుగన్, వనతి శ్రీనివాసన్ ఉన్నారు.

**1.తమిళిసై సౌందరరాజన్**

తమిళనాడు బీజేపీ సీనియర్ నేతగా, పార్టీ విధేయురాలిగా తమిళిసై సౌందర్‌రాజన్‌కు పేరుంది. గతంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా, ఇటీవల వరకూ తమిళనాడు గవర్నర్‌గా ఆమె పనిచేశారు. 2024లో తిరిగి ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. సౌత్ చెన్నై లోక్‌సభ సీటు నుంచి పోటీ చేసి డీఎంకే అభ్యర్థి తమిళాచి తంగపాండియన్ చేతిలో ఓడిపోయారు. రాజకీయాల్లో అనుభవం ఉన్నప్పటికీ గతంలో ఆమె రాష్ట్ర బీజేపీ అధక్షురాలిగా ఉన్నప్పుడు పార్టీకి పెద్దగా లాభించినది లేదనే చెప్పాలి. అయితే విధేయత, అందరికి తెలిసిన వ్యక్తినే పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపిక చేయదలచుకుంటే ఆమె ఈ పదవికి గట్టి పోటీదారుగానే చెప్పాలి.

**2.నైనార్ నాగేంద్రన్**

సీజన్డ్ పొలిటీషన్‌గా ఈయనకు పేరుంది. అటు అన్నాడీఎంకేతోనూ, ఇటు బీజేపీతోనూ ఆయనకు సాన్నిహిత్యం ఉంది. అడ్మినిస్ట్రేషన్ అనుభవం ఉంది. అన్నాడీఎంకే ప్రభుత్వంలో (2001-2006) మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2017లో ఆయన బీజేపీలో చేరారు. విద్యుత్, పరిశ్రమలు, రవాణా వంటి కీలక పదవుల్లో పనిచేశారు. తిరునల్వేలి నుంచి పలుమార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. గెలిచిన సందర్భాలతో పాటు ఓడిన సందర్భాలు కూడా ఉన్నాయి. మార్వార్ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు దక్షిణ తమిళనాడుతోనూ, మర్వార్ వర్గీయుల్లోనూ పలుకుబడి ఉంది. ఈ క్రమంలో ఆయనను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకునే అవకాశం ఉండొచ్చు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓడిపోవడం ఆయనకు ప్రతికూలం కావచ్చు.

**3.ఎల్.మురుగన్**

రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడుగా ఉన్న ఎల్.మురుగన్ ప్రస్తుతం కేంద్ర సహాయ మంత్రిగా ఉన్నారు. ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడిగా పగ్గాలు అప్పగిస్తే దళిత ఓటర్లను పార్టీ వైపు ఆకర్షించే అవకాశం మెండుగా ఉంటుంది. న్యాయవాది కావడం, ఆర్ఎస్ఎస్‌తో ఉన్న అనుబంధం ఆయనకు కలిసొచ్చే అంశాలు. బీజేపీ చీఫ్‌గా ఆయన 2020 నుంచి 2021 వరకూ పనిచేశారు. పార్టీని విస్తరించే ప్రయత్నాలు గట్టిగానే చేశారు. అయినప్పటికీ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ధరపురం, 2024 లోక్‌సభ ఎన్నికల్లో నీలగిరి నియోజకవర్గం నుంచి ఓటమి చవిచూశారు. అయితే హిందుత్వవాదిగా, దళిత ప్రతినిధిగా చూసినప్పుడు ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడిగా పగ్గాలు అప్పగించే అవకాశాలు మెరుగ్గానే ఉన్నాయి.

**4.వనతి శ్రీనివాసన్**

ప్రస్తుతం కోయంబత్తూరు సౌత్ ఎమ్మెల్యేగా వనతి శ్రీనివాసన్ ఉన్నారు. తమిళనాడు బీజేపీ మహిళా నేతల్లో ప్రముఖులుగా ఆమెకు పేరుంది. పార్టీ మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలిగా పార్టీకి సేవలందించారు. 2021లో ప్రముఖ నటుడు కమల్‌హాసన్‌పై గెలవడం ఆమెకు రాజకీయంగానూ మంచి గుర్తింపు తెచ్చింది. ఓబీసీ కావడం, సంస్థాగత అనుభవం కలిసొచ్చే అంశాలు.

# ఈ రూల్స్ తెలుసా.. వీరు టోల్ ఫీజు కట్టనక్కర్లేదు




భారతదేశంలో ప్రతి రాష్ట్రంలోనూ అనేక టోల్ ప్లాజాలు ఉన్నాయి. ప్రస్తుత లెక్కల ప్రచారం దేశ వ్యాప్తంగా సుమారు 1063 టోల్ ప్లాజాలు ఉన్నాయి. వీటి సంఖ్య కూడా నానాటికి పెరుగుతోంది. గత 5 సంవత్సరాల్లో 400 లకు పైగా కొత్త టోల్ ప్లాజాలు ఏర్పాటయ్యాయి. త్రీ వీలర్ నుంచి భారీ వాహనాల వరకు రోడ్డుపై నడపాలంటే టోల్‌గేట్ వద్ద ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరూ టోల్ చెల్లిస్తేనే టోల్ గేట్ దాటేందుకు అనుమతిస్తారు. అయితే, గతంలో మాన్యువల్‌గా టోల్ ఛార్జీలు చెల్లించేవారు. కానీ, ఇప్పుడు అంతా ఆన్‌లైన్ సిస్టమ్ అయ్యింది. ఫాస్టాగ్ అందుబాటులోకి వచ్చింది. ఈ ఫాస్టాగ్ సహాయంతో క్షణాల్లో చెల్లింపులు జరిగిపోతున్నాయి. అయితే, ఫాస్టాగ్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.. కొన్ని నిబంధనలు కూడా పెట్టింది. అందులో 10 సెకన్ల నియమం చాలా కీలకమైంది. ఈ నియమం ద్వారా ఎలాంటి టోల్ ఫీజు చెల్లించకుండానే టోల్ గేట్ దాటే అవకాశం ఉంటుంది. మరి ఈ నియమం గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. ప్రతిరోజూ లక్షలాది వాహనాలు టోల్ ప్లాజాల గుండా వెళుంటాయి. వీటి కోసం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అనేక నియమనిబంధనలు రూపొందించి. ఈ నియమాల్లో ఒకటి 10 సెకన్ల రూల్. దీని ప్రకారం.. టోల్ ప్లాజా వద్ద ఒక వాహనం నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు నిలిచి ఉన్నట్లయితే.. అలాంటి వాహనానికి టోల్ ఛార్జ్ వర్తించదు. వారు టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు. రద్దీ సమయాల్లోనూ ఈ నియమం వర్తిస్తుందని ఎన్‌హెచ్ఏఐ స్పష్టం చేసింది. ఈ రూల్‌ని ఎన్‌హెచ్ఏఐ 2021లో తీసుకువచ్చింది.

**వీరు కూడా టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు..**

టోల్ ట్యాక్స్ పేమెంట్ విషయంలో మరో రూల్ కూడా ఉంది. అది కూడా సామాన్యులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఎన్‌హెచ్ఏఐ నిబంధనల ప్రకారం.. టోల్ ప్లాజాకు 20 కిలోమీటర్ల దూరంలోని వాహనాలకు ఈ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది. స్థానిక ప్రజలు తమ వాహనాలపై నిరంతరం వెళ్లాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను రూపొందించారు. అయితే, కమర్షియల్ వాహనాలకు మాత్రం ఈ అవకాశం లేదు. స్థానికులై ఉండి.. టోల్ ట్యాక్స్ మినహాయింపు కావాలంటే.. లోకల్ రెసిడెంట్ పాస్ గానీ, నెలవారీ పాస్ గానీ తీసుకోవాలి. అలాగే లోకల్ ప్రూఫ్ ఉండాలి. లేదంటే రెట్టింపు ఫైన్ కట్టాల్సి వస్తుంది.

# వక్ఫ్ బిల్లు ఆమోదంపై
# భారీ ఎత్తున నిరసనలు



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ లో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం ముద్ర పడిన కొన్ని గంటల వ్యవధిలోనే పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. పార్లమెంట్ లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్, తమిళనాడులో నిరసన గళం వినిపిస్తూ నిరసనకు దిగాయి ముస్లిం సంఘాలు. .'వక్ఫ్ సవరణ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాం' అంటూ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కతా, తమినాడులోని చెన్నై, గుజరాత్ లోని అహ్మదాబాద్ లో భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళలన్నీ జాయింట్ ఫారమ్ ఆఫ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలోని జరిగినట్లు జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐ తెలిపింది.

**అహ్మదాబాద్‌లో తీవ్రరూపం**

వక్ఫ్ బిల్లుపై నిరసన కార్యక్రమం అహ్మదాబాద్ లో తీవ్రరూపం దాల్చింది. రోడ్లపై కూర్చొని పెద్ద ఎత్తున నిరసన తెలపడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. అయితే పోలీసులు వారిని బలవంతంగా తొలగించే ప్రయత్నం చేసే క్రమంలో అక్కడ మరింత ఉద్రిక్తత నెలకొంది.

**తమినాడు వ్యాప్తంగా విజయ్ తమిళగ వెట్రి కజగం నిరసన**

చెన్నైలో కూడా ఇలాంటి దృశ్యాలు కనిపించాయి, అక్కడ ఇటీవలే పార్టీ స్థాపించిన నటుడు విజయ్ 'తమిళగ వెట్రి కజగం' రాష్ట్రవ్యాప్త నిరసనను ప్రకటించింది. చెన్నై, కోయంబత్తూర్, తిరుచిరాపల్లి వంటి ప్రధాన నగరాల్లో టీవీకే కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. చేతిలో ఫ్లకార్డులతో తమ నిరసన తెలిపారు. ముస్లింల హక్కులను హరించవద్దు అంటూ నిరసన వ్యక్తమైంది. కాగా, రెండు రోజుల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ, తీవ్రస్థాయి వాదోపవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు%-%2025పై పార్లమెంటు ఆమోద ముద్ర పడింది. విపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్యే లోక్‌సభ బుధవారం ఈ బిల్లును ఆమోదించడం తెలిసిందే. అది గురువారం రాజ్యసభ ఆమోదం కూడా పొందింది. 13 గంటలకు పైగా జరిగిన చర్చ అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట దాటాక ఓటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా జరిగింది. దాదాపుగా ప్రతి సవరణపైనా ఓటింగ్‌కు విపక్షాలు పట్టుబట్టాయి. వాటి సవరణలన్నీ వీగిపోయాయి. చివరికి బిల్లు ఆమోదం పొందింది. దానికి అనుకూలంగా 128, వ్యతిరేకంగా 95 ఓట్లు పడ్డాయి. వక్ఫ్ బిల్లును కేంద్రం ఇక రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అది చట్టంగా రూపుదాల్చుతుంది. వక్ఫ్ బిల్లును లోక్‌సభ 288%-%232 ఓట్లతో ఆమోదించడం తెలిసిందే

## బాలీవుడ్ హీరో మనోజ్ కుమార్ మృతి

**ముంబై :** బాలీవుడ్‌లో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ ఈ ఉదయం కన్నుమూశారు. 87 ఏళ్ల మనోజ్ కుమార్ కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. మనోజ్ కుమార్ మరణంపై బాలీవుడ్ తీవ్ర విచారం వ్యక్తంచేస్తోంది. ప్రముఖ నటుడి మరణం అభిమానులు, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.మనోజ్ కుమార్ చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. మనోజ్ కుమార్ తన దేశభక్తి చిత్రాలకు ప్రసిద్ధి చెందారు. ఆయన బాలీవుడ్‌లో 'భరత్ కుమార్'గా పిలుస్తారు.మనోజ్ కుమార్ మరణంపై చిత్రనిర్మాత అశోక్ పండిట్ మాట్లాడుతూ, "... దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, మా ప్రేరణ, భారత చలనచిత్ర పరిశ్రమకు 'సింహం' మనోజ్ కుమార్ మనతో లేరు. ఇది పరిశ్రమకు భారీ నష్టం " అని అన్నారు. జూలై 24, 1937న హరికృష్ణ గిరి గోస్వామిగా జన్మించిన మనోజ్ కుమార్ హిందీ చిత్రసీమలోకి ప్రవేశించి చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. అతను "షహీద్" (1965), "ఉప్కార్" (1967), "పురబ్ ఔర్ పశ్చిమ్" (1970), "రోటీ కప్డా ఔర్ మకాన్" (1974) వంటి దేశభక్తి ఇతివృత్తాలతో కూడిన చిత్రాల్లో నటించడమే కాకుండా దర్శకత్వం కూడా చేశారు. ఈ సినిమాల కారణంగా ఆయనను 'భరత్ కుమార్' అని కూడా పిలిచేవారు.దేశభక్తి చిత్రాలే కాకుండా, "హరియాలీ ఔర్ రాస్తా", "వో కౌన్ థీ", "హిమాలయ్ కి గాడ్ మే", "దో బదన్", "పత్తర్ కే సనమ్", "నీల్ కమల్" "క్రాంతి" వంటి ఇతర ముఖ్యమైన చిత్రాల్లో నటించాడు, దర్శకత్వం వహించాడు. 1995లో 'మైదాన్-ఎ-జంగ్' చిత్రం ఆయన నటించిన చివరి సినిమా. అవార్డులు, గౌరవాలు మనోజ్ కుమార్ భారతీయ సినిమాకు చేసిన కృషికి గాను 1992లో పద్మశ్రీ, 2015లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు.

## డీఎంకే సర్కార్‌కు ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ/చెన్నై :** వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ పరీక్ష విషయంలో డీఎంకే ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. నీట్ పరీక్ష నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలని తమిళనాడు చేసిన అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు. ఈ విషయాన్ని శుక్రవారం ఆ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. తమ ప్రభుత్వం అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నీట్‌ను ఉప సంహరించుకోలేదన్న ఆయన.. ఈ వ్యవహారంలో తమిళనాడు చేస్తున్న పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకు ఈ నెల 9వ తేదీన పార్టీలకతీతంగా ఎమ్మెల్యేందరితోనూ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. నీట్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ఎప్పటి నుంచో పోరాటం చేస్తోంది. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ, పరీక్షను క్లియర్ చేయలేని స్థితిలో పలువురు అభ్యర్థులు బలవన్మరణానికి పాల్పడడంతో ఇదొక తీవ్ర అంశంగా మారిందక్కడ. కోచింగ్‌లకు వెళ్లే స్తోమత లేని విద్యార్థుల పాలిట ఇదొక శాపంగా మారిందనే అభిప్రాయం అక్కడ వ్యక్తమైంది. సామాజిక న్యాయం దక్కాలంటే నీట్ వద్దనే నినాదంతో పోరాడుతూ వస్తోంది. అందుకే నీట్ బదులు 12వ తరగతి మార్కుల ఆధారంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి తమిళనాడును అనుమతించాలని తమిళనాడు ప్రభుత్వం ఒక బిల్లును రూపొందించింది. అయితే.. 2021-22 నుంచే అది పెండింగ్‌లో ఉంటూ వస్తోంది. ఈ క్రమంలో.. కిందటి ఏడాది జూన్‌లో తమిళనాడు ప్రభుత్వం ఏకగ్రీవంగా నీట్‌ను రద్దు చేయాలంటూ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది కూడా. అయినప్పటికి కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదు. తాజా ఎదురు దెబ్బపై స్టాలిన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. దక్షిణ రాష్ట్రం మరోసారి అవమానానికి గురైందని అన్నారు. "కేంద్రం తమిళనాడు అభ్యర్థనను తిరస్కరించవచ్చు. కానీ, మన పోరాటం మాత్రం ఆగదు. న్యాయ నిపుణులపై చర్చించి ఈ నిర్ణయాన్ని సవాల్ చేసే అంశం పరిశీలిస్తాం అని స్టాలిన్ ప్రకటించారు. మరోవైపు తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్ కూడా నీట్‌కు వ్యతిరేకంగా ఓ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఇంకోవైపు.. కాంగ్రెస్, ఆర్జేడీ లాంటి పార్టీలు కూడా నీట్‌ను మొదటి నుంచే వ్యతిరేకిస్తూ వస్తున్నాయి.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ:** బీజేపీ సర్కారు తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆ బిల్లు పాసైన విషయం తెలిసిందే. ఆ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. అయితే ఆ బిల్లుకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లనున్నట్లు ఇవాళ కాంగ్రెస్ పార్టీ నేత జయరాం రమేశ్ తెలిపారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో ట్వీట్ చేశారు. 2019లో ప్రభుత్వం తెచ్చిన సీఏఏను సుప్రీంలో సవాల్ చేశామని, 2005 ఆర్టీఐ చట్టం సవరణను ప్రశ్నిస్తూ సుప్రీంలో సవాల్ చేశామన్నారు. ఎన్నికల నిర్వహణ అంశంపై తెచ్చిన సవరణలను ప్రశ్నిస్తూ కూడా సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పార్టీ కేసు ఫైట్ చేస్తోందన్నారు. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టం అమలను నిలదీస్తూ కూడా సుప్రీంలో కేసు వేశామన్నారు. ఇప్పుడు వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ బద్ధతను ప్రశ్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనిపై సుప్రీంకోర్టులో పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన అసదుద్దీన్ ఒవైసీ

**ఢిల్లీ:** వక్ఫ్ బిల్లుపై అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో ఆయన సవాల్ చేశారు. వక్ఫ్ బిల్లు చట్ట విరుద్ధమని.. వక్ఫ్ ఆస్తులు లాక్కునే కుట్ర జరుగుతోందంటూ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. ఈ వివాదాస్పద బిల్లు ఆమోదం పొందడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. కాగా, రెండు రోజుల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ, తీవ్రస్థాయి వాదోపవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు%-%2025పై పార్లమెంటు ఆమోదముద్ర పడింది. విపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్యే లోక్‌సభ బుధవారం ఈ బిల్లును ఆమోదించడం తెలిసిందే. అది గురువారం రాజ్యసభ ఆమోదం కూడా పొందింది. 13 గంటలకు పైగా జరిగిన చర్చ అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట దాటాక ఓటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా జరిగింది.

# న్యాయమా నీవెక్కడ?

-మొదటి పేజి తరువాయి

ఎక్కడ చూసినా భూవివాదాలు, అన్నదమ్ముల పంచాయతీలు, తండ్రి కొడుకులమధ్య పంచాయతీలు, భార్యాభర్తల పంచాయతీలు, అత్త కోడల మధ్య చిచ్చు రేపుతూ... పచ్చని గ్రామాల్లో పంచాయతీలు చెబుతూ ( కొందరు పెద్ద మనుషులు ) గ్రామాలలో పగలు ప్రతీకారాలు వైసమ్యాలను సృష్టిస్తున్నారు. కొత్తపల్లి గ్రామంలో కొంతమంది పెద్దమనుషులు ఇంటిపేరు కాదు,పెట్టుకున్న పేరు కాదు, సంబంధమే లేని అరువు తెచ్చుకున్న అరిగిపోయిన రికార్డు లాగా పేరుకు ముందు తోకలు తగిలించుకొని పెత్తనం చేయడం వారి నైజం.

**తగాదాలు వివాదాలె పెట్టబడులు.**

ఊరిలో భూమి వివాదాలు, కుటుంబ వివాదాలు, వారికి ఆర్థిక వనరులు. పంచాయతీ చెప్పమని వస్తే పరిష్కారం కాకుండా ఏళ్ల తరబడి నాన్చుడే..... అందినంత ఆర్థికంగా దోచుకుంటారు. ముఖ్యంగా భూవివాదాల్లో కలగజేసుకొని ఇరుపక్షాల నుండి అందిన కాడికి దండుకుంటారు. పొద్దంతా బెల్ట్ షాప్, రాత్రి అయితే బార్ అండ్ రెస్టారెంట్ అన్న చందంగా తయారయింది. తొట్టి గ్యాంగ్ కు ఒక్కడు ఒప్పుకున్న పంచాయతీలో పదిమందికి మందులు విందులు ఉంటాయని, చిన్నాచితగా పెద్దమనుషులు చేరి నరాలు బిగబట్టి గొంతు చించుకొని మాట్లాడేవారికి తొట్టి గ్యాంగ్ కోరస్ పలుకుతుంది. తాన అంటే తందానా అంటారు. మందబలం చూసుకొని కుక్క మొరిగినట్టు పరిసర ప్రాంతాల్లో భయానక వాతావరణన్ని కలిగిస్తారు. న్యాయాన్ని అన్యాయం చేయడం వారి నైజం అని ప్రజలు అనుకుంటున్నారు.

**బాధితులు పోలీసులను ఎందుకు ఆశ్రయించరు.**


గ్రామాలలో కుటుంబ పంచాయతీలతోపాటు, ఎక్కువ భూపంచాయతీలే ఉంటాయి. గట్ల పంచాయతీ, దారి పంచాయతీ భూఅక్రమణ పంచాయతీలు ఉంటాయి. పోలీస్ స్టేషన్ కి బాధితులు వెళితే అది సివిల్ పంచాయతీ కాబట్టి పోలీస్ స్టేషన్లో న్యాయం జరగదని బాధితులకు తెలుసు,కోర్టుకు వెళ్లాలంటే సుదీర్ఘకాలం పడుతుంది. తక్షణ న్యాయం కోసం తప్పనిసరి పరిస్థితుల్లో పెద్దమనుషులను ఆశ్రయిస్తారు. అదే అదునుగా భావించి పంచాయతీని పెంచేందుకు ఆజ్యం పోస్తారు. ఇదే విషయమై అగ్నిధార గ్రామంలో ఒకరిద్దరి యువకుల అభిప్రాయాలు తీసుకుంటున్నప్పుడు. ఆసక్తికరమైన విషయాలు తెలిపారు. పంచాయతీలో పెద్ద మనుషులు అన్యాయం చేసినప్పుడు, ప్రశ్నిస్తే మనసులో పెట్టుకొని సమయం వచ్చినప్పుడు కక్ష సాధింపు చర్యలు చేపడతారని, రాజకీయరంగు పులిమి రచ్చరచ్చ చేస్తారని చెప్పుకొచ్చారు. గ్రామంలో ఎవరు పరిపాలించిన పంచాయతీలు చెప్పేది మాత్రం ఆ నలుగురే అన్నారు. గ్రామంలో కొంతమంది న్యాయం చెప్పే పెద్దమనుషులు ఉన్నప్పటికీ, దుర్మార్గులైన పెద్ద మనుషులు ఉండడం ద్వారా న్యాయం చెప్పే వాళ్ళు ముందుకు రావడం లేదని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా పోలీస్ శాఖ దృష్టి సారించి దుర్మార్గాలు చేస్తూ, అన్యాయాలకు పాల్పడుతున్న అవినీతి పరులను కంట్రోల్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సత్ప్రవర్తనతో ఉండేందుకు పోలీసువారు రౌడీషీటర్లకు ఏ విధంగానైతే కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారో. ఊరురా దొంగ పెద్దమనుషులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని న్యాయం గెలవాలని,ముఖ్యంగా పోలీస్ బాస్ రామగుండం పోలీస్ కమిషనర్ ఇటువైపు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఇంకా ఉంది మరికొంత సమాచారం**

# నిరుద్యోగులకు అండగా ఉంటాం

-మొదటిపేజీ తరువాయి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు. "ప్రజా ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ, యువకుల కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మా అందరికీ ఉద్యోగాలు వస్తాయి. వచ్చినటువంటి ఉద్యోగాల ద్వారా మా కుటుంబాల ఆర్థికంగా నిలబడటమే కాదు, ఆత్మగౌరవంతో బతకడానికి ఒక ఉపాధి దొరుకుతుందని దశాబ్దాల పాటు పోరాటం చేసిన నిరుద్యోగ యువతీ యువకులందరికీ ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, వాళ్ళందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమంలో ముందుంటుందని స్పష్టంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పమని చెప్పిన సందేశాన్ని" మీ అందరికీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆశించి పోరాడిన యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం ఉంటుందన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 59 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఉద్యోగ అవకాశాలు పొందలేని నిరుద్యోగ యువతీ యువకుల కోసం 9 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించామన్నారు. నా రాజకీయ జీవితంలో, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఒకే సంవత్సరం స్వయం ఉపాధి పథకాల కోసం 9 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చరిత్రలో లేదన్నారు.గత ప్రభుత్వం మాదిరిగా ప్రకటన చేయడం, వదిలేయడం లాంటి పని చేయకుండా రాజీవ్ యువ వికాస పథకం ప్రకటనకు ముందే దరఖాస్తుల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, సాంక్షన్, గ్రౌండింగ్ చేసేంత వరకు క్యాలెండర్ ఫిక్స్ చేసి ముందుగానే ప్రకటించమన్నారు. లక్షల మంది యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించడానికి హైదరాబాద్ నగరంలో ఐటీ సెక్టర్, నాలెడ్జ్ వ్యవస్థలను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. నాడు కొండలు గుట్టలు ఖాళీ ప్రదేశాలుగా ఉన్న హైటెక్ సిటీ ప్రాంతంలో ఐటి సెక్టార్ నెలకొల్పడానికి ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వేసిన పునాదులు, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు కూడా ఐటి సెక్టార్ ను అభివృద్ధి చేయడంతో ఈరోజు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు ఉన్న సంస్థలు ఇక్కడికి వచ్చి కంపెనీలు పెట్టడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని




వివరించారు.

హైదరాబాద్ నగరాన్ని విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మాణం అందులో స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ నగర అభివృద్ధికి మౌలిక వసతులు కల్పన కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.

ప్రపంచంలో పేరు ప్రఖ్యాతి పొందిన సంస్థలను తీసుకొచ్చి హైదరాబాద్ నగరాన్ని విస్తరించడంతో పాటు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి లక్ష 84 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఎంవోయూ చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్- రీజినల్ రింగ్ రోడ్ మధ్యన చేయాల్సిన అభివృద్ధి పట్ల ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రగతి నిరోధకులు చేస్తున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉంటూ నిరుద్యోగ యువతీ యువకులు అభివృద్ధి వైపు ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశం, ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్తు మంత్రిమండలి ముందుకెళ్తున్నదని వివరించారుయాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన గత పాలకులు చాలా సంవత్సరాలుగా ఇవ్వకపోవడంతో చాలా మందికి వారి వయసు కూడా దాటిపోయి ఉద్యోగ ఆరాధన కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ప్రొడక్షన్ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కు ప్రజాభిప్రాయ సేకరణ చేయించి, అనుమతులు తీసుకొచ్చి పనులు మొదలుపెట్టి పూర్తి చేశామన్నారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులు పూర్తి చేయడానికి అధికారులకు క్యాలండర్ ఫిక్స్ చేసి వారం, 15 రోజులు, నెల వారీగా సమీక్షలు చేసి పనులు పూర్తి చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్లాంటును ప్రారంభించామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా (భట్టి విక్రమార్క) నేను సమిష్టిగా ఆలోచన చేసి భూములు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని మాట ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అర్హత కలిగిన 112 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మా ప్రభుత్వం కల్పించిందన్నారు.

# సుప్రీం చీవాట్లతో . నష్టనివారణా చర్యల్లో సర్కార్

**హైదరాబాద్ :** కంచ గచ్చిబౌలి భూముల వివాదం కోర్టులు, ప్రతిపక్షాలు చుట్టుముట్టడంతో ప్రభుత్వం ఓ అడుగు వెనక్కి వేసింది. వివాద పరిష్కారానికి మార్గం కనుక్కునేందుకు వ్యూహరచన చేస్తోంది. అందుకే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ ఆందోళనకారులతో చర్చలు జరపనుంది. రోజు రోజుకు మరింత వివాదాస్పదమవుతున్న 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములపై కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆందోళ వ్యక్తం చేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు, ప్రజాసంఘాలతో సంప్రదింపులు జరపనున్నారు. ఈ వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఉదయం నుంచి గచ్చిబౌలి భూ వివాదంలో చాలా పరిణామాలు జరిగాయి. ఓవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడుతుంటే... మరో వైపు కోర్టులు వెంటాడాయి. హైకోర్టు, సుప్రీం కోర్టు రెండూ న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం తీరు, అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఉదయం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. స్పాట్‌కు వెళ్లి ఏం జరుగుతుందో తెలుసుకొని మధ్యంతర



నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. మధ్యాహ్నం 3.30కల్లా పూర్తి వివరాలు అందజేయాలని సూచించింది. ఈ నివేదిక అందిన వెంటనే విచారణ ప్రారంభించింది సుప్రీంకోర్టు. ఇందులో సీఎస్‌ను ప్రతివాదిగా చేర్చింది కోర్టు. అభ్యంతరాలు ఉన్నప్పుడు అత్యవసరంగా పనులు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీసింది. తమ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ ప్రశ్నలపై అఫిడవిట్ దాఖలు చేయాలని విచారణను 16కు వాయిదా వేసింది. ఇది చాలా సీరియస్ అంశంగా చెప్పిన సుప్రీంకోర్టు వచ్చే వాయిదా వరకు పనులు పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేసింది.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో కూడా విచారణ సాగింది. ఇప్పటికే పనులు నిలిపివేయాలని ఆదేశించిన కోర్టుదాన్ని పొడిగించింది. విచారణ ఏడుకు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు కూడా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## టీజీపీఎస్‌సీ... గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్

-మొదటిపేజీ తరువాయి

నియామకాలకు లైన్ క్లియర్ అయ్యింది కాగా, దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీఓ 55 కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 28న తెలంగాణ సర్కార్ జీఓ 29ను జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. ఇక ఇప్పటికే టీజీపీఎస్‌సీ గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ఉండనుంది.

## విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామి

-మొదటిపేజీ తరువాయి

బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనాధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు.

## తెలంగాణలో బర్డ్ ఫ్లూ కలకలం



**హైదరాబాద్ :** బర్డ్ ఫ్లూ మళ్లీ భయపెడుతోంది. బుధవారం హైదరాబాద్ నగర శివార్లలోని ఓ ఫౌల్ట్రీ ఫారమ్ లో బర్డ్ ఫ్లూ వైరస్ నిర్ధారణ కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేగింది. గత నాలుగు రోజుల క్రితం నగర శివారులోని ఓ ఫౌల్ట్రీలో వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. అధికారులు చనిపోయిన కోళ్ల నుంచి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించారు.ల్యాబ్ నుంచి వచ్చిన టెస్టు ఫలితాల్లో బర్డ్ ఫ్లూ అని నిర్ధారణ కావడంతో పౌల్ట్రీ ఫామ్స్ ను అధికారులు సీజ్ చేశారు. అందులో పనిచేస్తున్న వారందరి శాంపిల్స్ సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. బర్డ్ ఫ్లూ నిర్ధారణ నేపథ్యంలో కోళ్లతోపాటు కోడి గుడ్లను కూడా ఎవరికీ అమ్మొద్దని ఫౌల్ట్రీ యాజమానులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు.హైదరాబాద్ నగరంలోని అధిక శాతం చికెన్ దుకాణాలకు కోళ్లు, కోడి గుడ్లు నగర శివార్లలోని, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఫౌల్ట్రీ ఫామ్ ల నుంచి సరఫరా అవుతుంటాయి. ప్రస్తుతం నగర శివార్లలోని ఫౌల్ట్రీ ఫామ్ లో బర్డ్ ఫ్లూ కలకలం రేగడంతోపాటు.. పలు ఫామ్ లలోని కోళ్లు బర్డ్ ఫ్లూ కారణంగానే మరణించినట్లు నిర్ధారణ కావడంతో నగరంలోని చికెన్ ప్రియులు ఆందోళన చెందుతున్నారు.మరోవైపు ప్రస్తుతం బర్డ్ ఫ్లూగా నిర్దారణ అయిన అబ్దుల్లా పూర్ మెంట్ ఫౌల్ట్రీ ప్రాంతాన్ని అధికారులు రెడ్ జోన్ గా ప్రకటించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా నల్గొండ జిల్లా గుండ్రాంపల్లి, దోతిగూడెంలోని మూడు ఫౌల్ట్రీ ఫామ్స్ లో బర్డ్ ఫ్లూ సోకినట్లు అధికారులు గుర్తించారు. ఆయా ఫామ్స్ లో ఉన్న కోళ్లను అధికారులు జాగ్రత్తగా పూడ్చిపెట్టారు. ఆ ప్రాంతంలో ఐదు కిలో మీటర్ల వరకు రెడ్ జోన్ గా ప్రకటించారు.ఇదిలాఉంటే.. బాగా ఉడికించిన చికెన్, కోడిగుడ్లు తినడం వల్ల వ్యాధి సోకే అవకాశాలు ఏమాత్రం లేవని వైద్య నిపుణులు ఇప్పటికే స్పష్టం చేశారు. సాధారణంగా ఈ వైరస్ లు మనుషుల్లోకి ప్రవేశించవు. కానీ, కొన్నిసార్లు జలుబు నుంచి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు కలిగిస్తాయి. ప్రాణాలు కోల్పోవడమూ సంభవమే. కోళ్లు ఇతర ఫౌల్ట్రీ పక్షుల వ్యర్థాలను ముట్టుకోవడం ద్వారా వ్యాధి మనుషులకు వ్యాపించే అవకాశాలు ఎక్కువ. ఒకవేళ ఈ వ్యాధి వస్తే జలుబు, జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందితోపాటు కడుపు నొప్పి, వాంతులు, అతిసారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. బర్డ్ ఫ్లూ వైరస్ సోకకుండా ఉండాలంటే.. బాగా ఉండికించిన తరువాత మాత్రమే చికెన్, గుడ్లు వంటివి తినాలి. ఉడికించని పక్షి మాంసాన్ని ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచడం మేలు. ఫౌల్ట్రీ రంగంలో పనిచేసేవారు వ్యక్తిగత శుభ్రత కచ్చితంగా పాటించాలి. కోళ్ల ఫారమ్ లలో పనిచేసేటప్పుడు చేతులకు కచ్చితంగా తొడుగులు వేసుకోవటం, తరచూ చేతులు శుభ్రం చేసుకోవటం, ఎన్ 95 మాస్కులు ధరించడం, పీపీఈ కిట్లు, కళ్లజోళ్లు వాడటం ద్వారా వైరస్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు.

## ఎర్రబంగారానికి మంచి రోజులు



**ఖమ్మం :** మిర్చి పంటకు సరియైన మద్దతు ధర లేక రైతులు నష్టాల పాలవుతున్నారు. సాగు సమయంలో చీడపీడలు, ప్రకృతి విపత్తుల నుంచి పంటలను కాపాడుకొని ఆశించిన దిగుబడులు సాధించినప్పటికీ పంట విక్రయించే సమయంలో ధర లేక దివాలు తీస్తున్నారు. అయితే, ఇన్నాళ్లు స్తబ్దతగా ఉన్న మిర్చీ ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్ లో కదలికల వల్ల మిర్చి యార్డులో ధరలు కొంతమేర పుంజుకుంటున్నాయి. మిర్చి రకాన్ని బట్టి క్వింటాల్ కు సగటున రూ.300 నుంచి రూ.500 వరకు ధరలు అదనంగా చెల్లించి వ్యాపారులు కొనుగోళ్లు జరుపుతున్నారు. దీంతో రైతులకు కాస్త ఊరట లభించినట్లవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్ మార్కెట్లతోపాటు ఏపీలోని గుంటూరు నుంచి విదేశాలకు మిర్చి ఎగుమతులు క్రమంగా ఊపందుకుంటున్నాయి. దీంతో మిర్చీకి డిమాండ్ కొనసాగోంది.మిర్చి ధరలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైంది.. మన రైతులు పండించిన మిర్చి రకాలు చైనా, మలేషియా, థాయిలాండ్, వియాత్నాం, ఇండోనేషియా దేశాలకు ఎగుమతులు క్రమంగా పెరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. దీనికితోడు ఇటీవల వరకు ధరలు తక్కువగా ఉండటంతో దేశీయంగా కారంపొడి తయారీ కంపెనీలు మిర్చీ నిల్వలు పెంచుకుంటున్నాయి. దీంతో మిర్చికి డిమాండ్ ఉంటోంది. ఫలితంగా మార్కెట్లకు వచ్చిన సరుకు వచ్చినట్లే అమ్మకాలు జరుగుతున్నాయని, ఈ పరిణామాలు ఇన్నాళ్లు ధరలు లేక ఇబ్బంది పడుతున్న రైతులకు ఊరటనిచ్చే అంశమని వ్యాపారులు చెబుతున్నారు.ప్రస్తుతం తేజా రకం మిర్చి ఖమ్మం మార్కెట్ కు రోజువారీగా 19వేల నుంచి 20వేల క్వింటాళ్ల వరకు వస్తోంది. గత నెల వరకు క్వింటా రూ.11వేల నుంచి 12వేల వరకు పలికి ధరలు.. ప్రస్తుతం రూ.13వేల నుంచి రూ.13500 వరకు పలుకుతోంది. వరంగల్ మార్కెట్ కు రోజువారీగా తేజా రకం మిర్చి 6వేల క్వింటాళ్లకు పైగా వస్తుంది. రూ.13వేల వరకు క్వింటా ధర పలుకుతుంది. అదేవిధంగా వండర్ హాట్ రకం రూ. 14వేల నుంచి రూ.15,500 వరకు ధర పలుకుతుంది.

# సంపాదకీయం

## బెట్టింగ్ యాప్‌లను నిషేధించలేరా?

ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు.. ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన రాష్ట్రాల్లో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌లను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు. కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు కూడా ఉన్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు కొంతమంది ఇవి నిషేధించినవని, వీటి తీవ్రత ఈ స్థాయిలో ఉంటుందని తెలియక ప్రమోట్ చేశామని తప్పించుకుంటున్నారు. ఇదే బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబారు లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆ యా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మన రాష్ట్రంలో 1974లో ఎ.పి. గేంబ్లింగ్ యాక్ట్ వచ్చినా గోవా, సిక్కిం తదితర రాష్ట్రాల్లో ఉండడంతో ఇక్కడ నియంత్రణ సాధ్యం కాలేదు. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు కేంద్ర రెవెన్యూ సెక్రటరీయే ప్రకటించారంటే దీని ఆదాయంపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో అర్థమౌతోంది. ప్రజలు ఎలా పోయినా పరవాలేదు. మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. అంటే సులభంగా ఆదాయం రావడమనేది ప్రజలకే కాదు, ప్రభుత్వాలకు కూడా అలవాటయ్యిందనే వాదనలకు బలం చేకూర్చినట్లయ్యింది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందనే పేరుతో దీనిపై నియంత్రణ చేయకపోవడం దుర్మార్గం. ఈ ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే.. విలాసాల కోసమో, సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతోనో మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు ఎందుకని ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు? సాంఘికంగా ఇంతటి ప్రభావాన్ని చూపుతున్నవాటిని ఎందుకు నిషేధించలేకపోతున్నవి? కేవలం వీటి ద్వారా ప్రభుత్వాలకు వచ్చే ఆదాయమే కొలమానమా? ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి గురించి నిత్యం వల్లె వేస్తూ వుంటుంది. మరి యువత ఈ బెట్టింగ్, జూదం యాప్‌ల ద్వారా నాశనమైపోతుంటే పట్టనట్లుండడం ఏం దేశభక్తి? ఇటువంటి వాటిని నిషేధించవద్దని ఎవరూ చెప్పలేదు. మరి ఎందుకు నిషేధించడం లేదు? అనేక దేశాల్లో 1949 లోనే ఇటువంటి బెట్టింగ్, జూదాలను సంఘ విద్రోహ చర్యలుగా పరిగణించి నిషేధించాయి. మన దేశంలో కూడా దేశవ్యాప్తంగా ఒకే చట్టం రావాలి. వీటిని అడ్డగోలుగా ప్రమోట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీటి సూత్రధారులను, మోసగించి విదేశాలకు పారిపోయిన వారిని దేశంలోకి రప్పించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి. యువత బెట్టింగ్, జూదం, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా పరివర్తన కలిగించాలి. యువతకు ఉపాధి కల్పనపై ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలి. కుటుంబాల్లో కూడా ఇటువంటి జూదాల జోలికి వెళ్లకుండా రెగ్యులర్‌గా కనిపెట్టుకుంటూ ఉండాలి.

# కమనీయం రామయ్య కళ్యాణానికి



అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుమల తర్వాత రాష్ట్రంలో ఆరు పెద్ద దేవాలయాలు ఉండేవి... అవి దేవాదాయ శాఖచే 6ఏ టెంపుల్స్ గా గుర్తింపు పొందాయి. శ్రీశైలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయవాడ కనకదుర్గమ్మ, భద్రాచలం, వేములవాడ దేవాలయాలను 6ఏ టెంపుల్స్ అని పిలిచే వారు . 6ఏ అంటే ఆరు ఏ గ్రేడ్ టెంపుల్స్ అని అర్థం. రాష్ట్ర విభజన తర్వాత ఈ ఆరు ఏ గ్రేడ్ టెంపుల్స్‌లో వేములవాడ , భద్రాచలం తెలంగాణలోకి రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, భద్రాచలం మండలంలోని రెవెన్యూ గ్రామం భద్రాచలం. ఇక్కడ భక్త రామదాసు నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము కలిగిన గోదావరి నది దక్షిణ తీర పుణ్యక్షేత్రం. దీనిని భద్రాద్రి, శ్రీరామ దివ్యక్షేత్రం అనే పేర్లుతో కూడా పిలుస్తారు. పూర్వపు జిల్లా కేంద్రమైన ఖమ్మం పట్టణానికి 105 కి.మీ.ల దూరంలో ఉంది.పూర్వం భద్రుడు అను భక్తుడు శ్రీ రాముడుకి తపస్సు చేసి, తను ఒక కొండగా మారి తనపై శ్రీ రాముడు వెలసే విధంగా వరం పొందాడని అంటారు. ఆ కొండకు భద్రుడు పేరు మీద భద్రగిరి అని తరువాతి కాలంలో ఆ పట్టణానికి భద్రాచలం (భద్ర ం అచలం) అని పేరు స్థిరపడింది. గోల్కొండ నవాబు అబుల్ హసన్ తానీషా పాలనా కాలంలో భద్రాచల ప్రాంతానికి తహశీల్దారుగా కంచెర్ల గోపన్న పని చేసే వాడు. ఇక్కడికి సమీపంలోని నేలకొండపల్లి గ్రామానికి చెందిన గోపన్న శ్రీరామ భక్తుడు. తాను ప్రజల నుండి వసూలు చేసిన పన్ను (6 లక్షల రూపాయలు) సొమ్మును ప్రభుత్వా నికి జమ చెయ్యకుండా,1645 – 1680 మధ్య కాలంలో భద్రగిరిపై శ్రీ రాముడు వెలసిన ప్రదేశమందు రామాలయాన్ని నిర్మించాడు. సీతా రామ చంద్ర స్వాములకు రకరకాల నగలు – చింతాకు పతకం, పచ్చల పతకం మొదలైనవి చేయించాడు. ఆ సొమ్ము విషయమై తానీషా గోపన్నను గోల్కొండ కోటలో బంధించగా, ఆ చెరసాల నుండి తనను విముక్తి చెయ్యమని రాముణ్ణి గోపన్న ప్రార్థించాడు. ఆ సందర్భంలో రామునిపై రచించి, పాడిన పాటలే రామదాసు కీర్తనలుగా ప్రసిద్ధి చెందాయి.గోపన్న కీర్తనలకు తన్మయత్వం చెందిన రాముడు, దేవాలయ నిర్మాణానికి ఉపయోగించిన ప్రభుత్వ సొమ్మును తానీషాకు చెల్లించి, గోపన్నకు చెరసాల నుండి విముక్తి ప్రసాదించాడని ఐతిహ్యం. అలా కంచెర్ల గోపన్నకు రామదాసు అనే పేరు వచ్చింది. దేవాలయమందు సీతా, లక్ష్మణ, హనుమంత సమేతంగా శ్రీరామ చంద్రుడు ఇక్కడ అత్మారాముని రూపంలో కొలువుతీరి ఉన్నాడు. సీత, రాముని తొడపై కూర్చొని ఉన్నట్లు ఇక్కడి విగ్రహాలు చెక్కబడి ఉన్నాయి. మరే దేవస్థానం లోనూ లేని ప్రత్యేకత ఇది. ప్రతి సంవత్సరం శ్రీరామ నవమికి వైభవంగా జరిగే సీతారామ కళ్యాణ ఉత్స వానికి అశేష ప్రజానీకం వస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కళ్యాణోత్స వానికి ముత్యపు తలంబ్రాలు, పట్టు వస్త్రాలు పంపించడం సాంప్రదాయం. ఇక్కడ శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరుగుతుంది. రామ దాసు చేయించిన వివిధరకాల నగలు దేవస్థానపు ప్రదర్శనశాలలో ప్రదర్శనకు ఉంచారు. భద్రాచలం లోని శ్రీరాముడిని వైకుంఠ రాముడు అని అంటారు. ఇక్కడి రాముడు వైకుంఠమునకు వెళ్ళిన తరువాత మరల భూమి మీదకి వచ్చి, తన భక్తుడైన భద్రుడి కోరిక తీర్చి భద్ర పర్వతంపై నిలిచాడు. భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామనవమి కళ్యాణ బ్రహ్మోత్సవాల సందడి ఊపందుకుంది. కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో 6న కళ్యాణం, 7న పట్టాభిషేకం నిర్వహించ నున్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఇప్పటికే భద్రాచలం పట్టణాన్ని అందంగా ముస్తాబు చేశారు. పట్టణ ప్రధాన కూడళ్లలో స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. రామాలయానికి, మిథిలా స్టేడియానికి రంగులు వేసి విద్యుత్ లైట్లను అలంకరించారు. రాములోరి కళ్యాణం, పట్టాభిషేకం జరిపే మిథిలా ప్రాంగణంలో సెక్టార్‌ల వారీగా బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు సుమారు లక్ష మందికి పైగా భక్తులు భద్రాచలం వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తోంది. ఇప్పటికే అధికారులు శ్రీరామనవమి వేడుక నిర్వహణపై పలుమార్లు దేవస్థాన ఈవో రమాదేవి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లలో తలమునకలయ్యారు కళ్యాణ మహోత్సవంలో వినియోగించే తలంబ్రాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. సాధారణంగా రోజువారి నిత్య కళ్యాణంలో ఉపయోగించే తలంబ్రాలు పసుపు రంగులో ఉంటాయి. అయితే ఏడాది కోసారి నిర్వహించే కళ్యాణ మహోత్సవాల్లో మాత్రం తలంబ్రాలు ఎరుపు రంగులో ఉంటాయి. భద్రాద్రిలో ఈ తలంబ్రాలను ప్రత్యేకంగా తయారు చేస్తారు. బియ్యంలో పసుపు, కుంకుమ, నెయ్యి, బుక్కా, గులాములు, సుగంధ ద్రవ్యాలు కలిపి తలంబ్రాలను తయారు చేస్తారు. ఇలా తలంబ్రాలను తయారు చేయడం భక్త రామదాసు కాలం నుంచి ఆచారంగా వస్తోంది. గత కొన్ని సంవత్సరాల నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల భక్తులు.. వడ్లను గోటితో వలిచి సీతారాముల కళ్యాణంలో వినియోగించేందుకు భద్రాచలం తీసుకువస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా, వరంగల్, కరీంనగర్, కొత్తగూడెం, మణుగూరు, హైదరాబాద్?లోని భక్తులు గోటితో వలిచిన వడ్లను స్వామివారికి సమర్పిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భద్రాద్రి రామయ్యకు కోటి గోటి తలంబ్రాలు సమర్పిస్తున్న మహిళలు ఈ ఏడాది 2 క్వింటాళ్ల వడ్లను వలిపించి భద్రాద్రి సన్నిధికి అందించారు. ఈనెల 6న జరగనున్న సీతారాముల కళ్యాణం మహోత్సవంలో ఈ కళ్యాణ తలంబ్రాలను వాడనున్నారు. శ్రీరామనవమి రోజున తలంబ్రాలకు 60 కౌంటర్లు, ప్రసాదాలకు 19 కౌంటర్లు ఏర్పాటు చేశారు. ముత్యాల తలంబ్రాల పొట్లాలను ఆర్టీసీ కార్గో, ద్వారా బుక్ చేసుకున్న వారికి పంపిస్తారు. నేరుగా కౌంటర్ల లోనూ విక్రయించ నున్నారు. ఈ ఏడు రాష్ట్ర ప్రభుత్వం 2.50 కోట్ల నిధులను మంజూరు చేసింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆన్‌లైన్‌లో సైతం భక్తులు కళ్యాణోత్సవాలను వీక్షించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడు ఏప్రిల్ 5న ఎదుర్కోలు, 6న కళ్యాణం, 7న పట్టాభిషేకం, 8న సదస్యం, 9న తెప్పోత్సవం, 10న ఓంజల్ సేవ, 11న వసంతోత్సవం, 12న చక్రతీర్థం పుష్పయాగం నిర్వహించ బడతాయి. తద్వారా బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి కానున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రప్రథమంగా ప్రభుత్వ పక్షాన పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించ నున్నారు.

# తీర ప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు



భారత దేశంలో క్రి.పూ. 2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్ట మొదటి నౌకాతీరం నిర్మించబడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధానమంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్థ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది నిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు. 1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లోఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్ – రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం. భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్రపరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి వ్యాయా మాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికాదళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకాదళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టార్పిడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ – ఐ ఎన్ ఏస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకాదళంలో ప్రవేశపెట్ట బడిన తొలి జలాంతర్గామి – ఐఎన్ఏస్ కల్వరి.

# అంబేద్కర్ విగ్రహానికి 50,000/- (యాభై వేలు) సహాయం అందజేత

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్‌టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం గుండాల గ్రామం లో స్థానిక నాయకులు,యువజన సంఘం నాయకుల కోరిక మేరకు తెలంగాణ టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి 50,000వేల రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. విగ్రహ పనులు పూర్తి చేసి గ్రామ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి బేస్మెంట్ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో,యెన్నం శ్రీకాంత్ రెడ్డి,కొమ్ము కృష్ణ,కొమ్ము అంజయ్య,కొమ్ము శేఖర్, కొమ్ము పెద్దయ్య,కొమ్ము లక్షమయ్య, కొమ్ము శ్రీను,కొమ్ము అంజయ్య,దొడ్డి నరసింహ, పెరుమల్ల ఆంజనేయులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన వివరాలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఊర్కొండ మండలం ఊర్కొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్న టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సు%శీ%కి రెడ్డి రాఘవేందర్ రెడ్డి, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం రక్షిత త్రాగునీటి కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతోఏర్పాటు చేయనున్నమినరల్ వాటర్ ప్లాంట్ పూజ ఉదయం 10:30 గం.లకు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొనడం జరుగుతుంది. కావున ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో ఉన్న అభిమానులు, శ్రేయోభిలాషులందరు పాల్గొనగలరని మనవి.

# వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని ముస్లిం జేపీసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో ముస్లిం జేపీసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం స్థానిక జామే మజీద్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ ప్రధాన రహదారి నుండి అంబేద్కర్ సర్కిల్ వద్ద చేరుకొని రాస్తారోకో నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు అనంతరం కల్వకుర్తి ఆర్డిఓ కార్యాలానికి చేరుకొని వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలంటూ ఆర్డిఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణంలోని అన్ని మజీదుల ఇమాములు మరియు ముస్లిం జేపీసీ నాయకులు భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే



సి పి ఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

కల్వకుర్తి మండలం లోని ముకురాల గ్రామంలోని, గుండూరు నుండి మొకరాల ప్రధాన రోడ్డు ఎస్సీ కాలనీ పక్కన ఉన్న కల్వర్టు గుండా వర్షాకాలం వస్తే, వర్షపు వరద నీరు సక్రమంగా వెళ్లలేక వర్షపు నీరు మొత్తం పక్కన ఉన్న ఎస్సీ కాలనీ ఇండ్లలోకి పారుతుందని, ఆ నీటిలో పాములు ,కప్పలు, తేళ్లు వస్తుంటాయని కాలనీవాసులు తెలిపారు. అంతేకాకుండా ఎక్కువ రోజులు వర్షాలు పడితే పక్కన ఉన్న పునాదులలోకి నీరు చేరుతుందని వర్షపు నీరుకు గోడలు నాని కూలిపోయే అవకాశం ఉన్నదని ఇట్టి కల్వర్టును గతంలో కాలనీలో ఇల్లు కట్టని రోజుల్లో కల్వర్టు నిర్మాణం చేశారన్నారు. ప్రస్తుతం కల్వర్టును తొలగించి ఇంకా కాలనీ పై భాగంలో కొత్తగా నిర్మించి నీరు పోలాలలోకి వెళ్లేటట్టుగా చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముకురాల పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో, నాయకులు సి. బాల్రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, మరియు ముకురాల సిపిఎం పార్టీ నాయకులు సిద్దయ్య, వెంకటయ్య గ్రామస్తులు ఇంజమూరు వెంకటయ్య, మల్లేష్, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను పూర్తిగా రూపుమాపాలి..

## ఎస్సై నారాయణ

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ ఎస్సై నారాయణ మీడియాతో మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు విద్యార్థులు, ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి




వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు విక్రయించిన, తీసుకున్న వారికి కఠిన శిక్షలు తప్పవు అని ఎస్సై నారాయణ ప్రజలకు హెచ్చరించారు అదేవిదంగా రాయికోడ్ మండల కేంద్రంలో గత సంవత్సరం ప్రాపర్టీ అఫెన్సెస్ లో పోయిన డబ్బు కంటే కూడా సైబర్ నేరల వల్లన పోయిన డబ్బే ఎక్కువ అని అన్నారు. ఇందులో ఎక్కువ చదువుకున్న వ్యక్తులు కూడా ఉన్నారని కాబ్బటి సైబర్ నేరల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండి అప్రమతంగా ఉండాలన్నారు. విద్యార్థుల వారి కుటుంబ సభ్యులకు వారి బంధువులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి 1 గంటలో 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు

# అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణని పరామర్శించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, గత వారం రోజుల క్రితం గుండె ఆపరేషన్ చేయించుకొని, హైదరాబాదులోనీ పాత ఎమ్మెల్యే క్వాటర్స్ లో విశ్రాంతి తీసుకోవడం జరుగుతుంది.విషయం తెలుసుకొని నివాసానికి చేరుకొని ఎమ్మెల్యే వంశీ కృష్ణ ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకొని పరామర్శించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి.ఈ కార్యక్రమంలో,యువజన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# విద్యా దంపతులకు విద్యాస్ఫూర్తి అవార్డు ప్రధానం



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** మండల కేంద్రంలోని ఆంగ్ల మధ్యమ పాఠశాల నిర్వాహకులు, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కంఫర్ట్ వినయ్, సౌమ్య దంపతులకు విద్యాస్ఫూర్తి అవార్డును ప్రముఖ డాన్స్ మాస్టర్ దేవా అందజేశారు. కమాన్పూర్ మండలకేంద్రులోని మొదటి ఆంగ్ల మధ్యమ పాఠశాల కంఫర్ట్ గ్రామర్ స్కూల్ 2001 వ సంవత్సరంలో స్థాపించి ఆహ్లా దకరమైన వాతవరణంలో, స్వంత భవనంలో కార్పొరేట్కు దీటుగా విద్య నందిస్తూ, మంచి కమశిక్షణతో ఉత్తమ ఫలితాలు సాదిస్తూ కమానపూర్ చుట్టు ప్రక్కల గ్రామ విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యనందించి వారిని డాక్టర్లుగా, లాయర్లుగా, పోలీసులు, ఇంజనీర్లుగా తయారు చేస్తున్నారని. ఇట్టి సేవలను గుర్తించి బిట్ బిట్ డాన్స్ అకాడమీ దేవా కళాబృందం అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పురస్కారం విద్యాస్ఫూర్తి అవార్డును పులిపాక దేవ, రామస్వామి,సీనియర్ పాత్రికేయుడు జబ్బార ఖాన్ అధ్వర్యంలో -అందజేసి శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ



**కమాన్ పూర్ :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ముథం రాధమ్మ ఇటీవల మరణించగా శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఆకుల ఓదెలు, బొల్లపల్లి శంకర్ గౌడ్, నాయకులు పిన్రెడ్డి కిషన్ రెడ్డి, అడ్వాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన బోడ బీరప్ప అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు% కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేంద్రము,నాగయ్య, కృష్ణయ్య,బీరప్ప,మల్లేష్, జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన కడ్తాల లక్ష్మయ్య గురువారం సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబానికి అండగా ఉంటామని 3000(మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి, యాదయ్య, సుధాకర్, దశరథం, లక్ష్మీనారాయణ, పరంజ్యోతి, యాదయ్య, శేఖర్, యాదయ్య, పెంటయ్య, రామస్వామి, శేకర్, మైసయ్య, జంగయ్య, మైసయ్య, లక్ష్మయ్య, మల్లేష్, పరుశరాములు, పర్వతాలు, సత్యం, రాజు, రవి, కుమార్, భగవంతు, రమేష్, శ్రీశైలం, అశోక్, వినోద్, సతీష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం గోడపత్రిక ఆవిష్కరించిన మంత్రి

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** రాజీవ్ యువ వికాసం గోడపత్రికను శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలో ఆవిష్కరించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన రాజీవ్ యువ వికాసం గోడపత్రికను మంత్రి ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల నిరుపేద నిరుద్యోగ యువకులకు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని చేపట్టినట్టు తెలిపారు ఈ పథకం కింద రూ. లక్ష వరకు రుణం తీసుకున్న వారికి 90% రాయితీ 2లక్షల రుణం తీసుకున్న వారికి 80శాతం రాయి 2 లక్షల నుండి నాలుగు లక్షల లోపు రుణం తీసుకున్న వారికి ప్రభుత్వం 70 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు.ఈ పథకం కు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి కుల ఆదాయ ధ్రువపత్రాలతో ఆన్లైన్లో ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకొని ఈ హార్డ్ కాపీలను మున్సిపల్ కార్యాలయాలు ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో అందించాలని సూచించారు ఈ పథకంపై విస్తృత స్థాయి అవగాహన కల్పించండి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు . అందులో భాగంగా గోడ పత్రికను ఆవిష్కరించినట్లు మంత్రి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ/ గిరిజన సంక్షేమ శాఖ (ఇంచార్జి) అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామాచారి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు

## చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి

### ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్

**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** లక్ష్యంతో చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్వప్న కాలనీ పాఠశాలలో తేజస్ పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ సమావేశంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు మాటేంటి గట్టయ్య చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వల చేసిన అనంతరం.. మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా తీర్చిదిద్దుతుందని విద్యార్థులు విద్యా బుద్ధులతో పాటు క్రీడాల రంగాలలో రాణిస్తున్నారని జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే విధంగా క్రీడాకారులను తీర్చి దిద్దుతున్నామని అంతేకాకుండా సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులకు చిన్నతనం నుండే పండుగల పై అవగాహన కల్పిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు.



విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా తమ పాఠశాల ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు సెల్ ఫోన్ కు బానిసలుగా మారుతున్నారని సెల్ ఫోన్ ను ఎంత దూరం ఉంచితే అంత మంచి భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. అనంతరం తమ విద్యార్థులు సాధించిన విజయాలను చదివి వినిపించారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను అందించారు. పాఠశాలలో విద్యార్థులు నేర్పుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సైతం మెమోటోలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృత కార్యక్రమాలు ఉరూతలు దించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులపాటు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# కల్వకుర్తి స్వేరోస్ డివిజన్ అధ్యక్షుడిగా వట్టేపు కిషోర్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలో అర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో స్వేరోస్ రాష్ట్ర,కమిటీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన వట్టేపు కిషోర్ ను కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వట్టేపు కిషోర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన స్వేరోస్ నాయకులకు ధన్యవాదాలు తెలియ జేసుకుంటూ, ఇచ్చిన పదవిని తూచా తప్పకుండా పాటిస్తూ ,మహనీయుల ఆశయాలను కొనసాగిస్తు, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం,పెద విద్యార్థులను అక్షరమే ఆయుధంగా ముందుకు సాగుతూ సమాజంలో ఎదగాలని నిరంతరం శ్రమిస్తున్నఅర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో నడుస్తాని తెలుపడం జరిగింది,ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర నాయకులు అశ్విన్ కుమార్, రాష్ట్ర నాయకులు దుబ్బ నగేష్, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రమేష్, స్వేరస్ సీనియర్ నాయకులు జంగిలి నిరంజన్ , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్, సోషల్ మీడియా ఇంచార్జ్ సంపత్ కుమార్, వంగూరు మండల అధ్యక్షులు దార్ల కసన్న, కల్వకుర్తి పట్టణానికి స్వేరోస్ ఇంచార్జ్ నిరటి మల్లేశ్, మబ్బు బాను ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘనమైన సన్మానం..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్4:** మందమర్రి ఏరియ,జనరల్ మేనేజర్ కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో లో జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,మందమర్రి ఏరియా లో ని జి.ఎం కార్యాలయంలో ఏరియా సర్వే ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ఉజ్వల్ బందోపాధ్యాయ, కేకే 5 గని మేనేజర్ గా విధులు నిర్వహించిన, ప్రవీణ్ విఫటిక్ శుక్రవారం రోజున,మందమర్రి ఏరియా నుండి బదిలీపై వెళ్తున్న సందర్భంగా..మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్,జి.ఎం జి.దేవేందర్, ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి,శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ...ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవులు రావడం ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యం అని అన్నారు, ఈ సందర్భంగా ఉజ్వల్ బందోపాధ్యాయ, ప్రవీణ్ విఫటిక్ మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జనరల్ మేనేజర్ కార్యాలయం,అన్ని గనుల, అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు, అధికారులు, పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల పట్ల అవగాహన



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 4 :** వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ,పోలీస్ శాఖ,వారి ఆధ్వర్యంలో.. సారంగపల్లి గ్రామ%శీ% పంచాయతీ కార్యాలయంలో నిషేధిత గ్లసిల్ పత్తి విత్తనాల వినియోగం నిషేధిత,గ్లోపోనేటు వినియోగం వల్ల కలుగు నష్టాలపై అవగాహన కార్యక్రమం పోలీసు, రెవెన్యూ,వ్యవసాయ వారు..నిర్వహించిన ప్రజలకు అవగాహన సదస్సు,రాలి నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ ఏ.వో కిరణ్మయి ఏ ఈ ఓ.తిరుపతి,మండల ప్రజా పరిషత్ ఆఫీసర్ రాజేశ్వర్ పంచాయతీ కార్యదర్శి సవ్య పోలీస్ శాఖ మందమర్రి ఎస్సై రాజశేఖర్,ఏ.స్ఐ మజీద్ ఖాన్,పోలీస్ సిబ్బంది మాజీ సర్పంచ్,తదితరులు పాల్గొన్నారు.

# కుర్మిద్ద గ్రామంలో సన్న బియ్యం పంపిణి ప్రారంభం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించడంజరిగింది.ప్రారంభానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి పాల్గొని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదప్రజల మంచి చెయ్యాలనే ఉద్దేశంతో రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందించే లక్ష్యంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అదేశాల మేరకు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగిందని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎల్లమ్మ, డీలర్ మైసయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య గౌడ్, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్,రవీందర్, శేఖర్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ విజయ భాస్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీస బాలరాజు, గ్రామ నాయకులు పర్వతాలు,మల్లేష్, రాజు,అరుణ్, శివ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**అగ్నిధారమంథని :** ఇటీవల అకాల మరణించిన పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు అరిశనపెల్లి శ్రీనివాస్ కుటుంబానికి తన స్నేహితులు శుక్రవారం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన అరిశనపెల్లి శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కుటుంబానికి అండగా నిలవడానికి నగదు సేకరించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సంతాప సభకు హాజరైన స్నేహితులు మాట్లాడుతూ... అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పంచుకునే ఆప్తమిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా మిత్రునితో గడిపిన క్షణాలు, మాపై చూపించిన ఆదరాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఢిల్లీ (ఆర్కెస్ట్రా కళాకారుల బృందం) వారి ఆత్మీయ అభిమానంతో చేసిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**అగ్నిధార న్యూస్ పెద్దమందడి వనపర్తి జిల్లా:** పెద్దమందడి మండలం మద్దిగట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ ఏడాది గురుకుల పాఠశాల ఎంపిక కొరకు నిర్వహించిన పోటీ పరీక్షలో ప్రభంజనం సృష్టించారు.గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాలలో అద్భుత ప్రతిభ చాటారు.మద్దిగట్ల పాఠశాల విద్యార్థులు ఎంపిక చేసుకున్న మొదటి పాఠశాలలోనే సీట్లు సాధించి నారు,5 మంది విద్యార్థులు ఒకేసారి సీట్లు సాధించడం పై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. సీటుసాధించిన వారిలో ఎమ్.నిషిత బిసి వెల్ఫేర్ వెల్టూర్.కే.గౌరి బీసీ వెల్ఫేర్ వెల్టూర్ జె.అక్షయ బీసీ వెల్ఫేర్ వెల్టూర్,ఏ.గణేష్ సోషల్ వెల్ఫేర్ మదనపురం,అఖీధ జనరల్ సొసైటీబాలానగర్ పాఠశాలలో సీట్లు పొందారు.ఈసందర్భంగా విజయం సాధించిన,విద్యార్థులను,ప్రధా నోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మండల విద్యాధికారి బాణం విష్ణు, గైడ్ టీచర్స్ శివరాజ్ బృందం అభినందించారు.

# మందమర్రి ఏరియాను సందర్శించిన జి.ఎం



**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 4:** కార్పొరేట్ జి.రఘుపతి

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన, జి.ఎం హెచ్.ఆర్.డి కార్పొరేట్ జి.రఘుపతి మందమర్రి ఏరియాను సందర్శించిన సందర్భంగా..జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. మందమర్రి ఏరియా జీ.ఎం జి.దేవేందర్ ఏరియా సీనియర్ అధికారులు శాలువాతో సత్కరించి, ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియా యొక్క స్థితిగతులను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో.. ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్,ఏరియా ఇంజనీర్ డీ.జీ.ఎం ఈ ఎం వెంకటరమణ, డీ.జీ.ఎం ఐ.ఈ.డి రాజన్న,డీ.జీ.ఎంఎఫ్ .ఏఆర్.వి.ఎస్ ఆర్.కే ప్రసాద్,డివై,పి.ఎం మైత్రేయ బంధు,ఐ.టీ

# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి , ఏప్రిల్- 04:** ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని మండలం దుబ్బ పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 173 లో ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడం జరిగిందని, ఏప్రిల్ 3న ఆవునూరు భాను చందర్ ప్రభుత్వ భూమిలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో 4 ఎకరాల స్థలంలో చెట్లను కొట్టివేసి చదును చేసి పొలం గట్టు వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మంథని మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ఫిర్యాదు పై పోలీసులు సంబంధిత భాను చందర్ పై బిఎన్ఎస్ సెక్షన్ 324(4), 329(3) %ంద% సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగిందని, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి చేయాలని చూస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాజీ మంత్రికి ఆహ్వానం



సాయి నగర్ కాలనీ హనుమాన్ భక్త బృందం

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణంలో తేదీ 06-04-2025 రోజున శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో కళ్యాణ కార్యక్రమానికి హాజరవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికిఆహ్వాన పత్రిక అదించిన దేవాలయ కమిటీ సభ్యులు గౌనూరు వెంకట్ స్వామి, బాలిశ్వరయ్యా ,బాప్పా ఆహ్వానం పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్,ఉంగ్లమ్ తిరుమల్, కంచే రవి,రవిప్రకాష్ రెడ్డి, ప్రేమ నాథ్ రెడ్డి,శేఖర్ గౌడ నాయక్ చిట్యాల రాము,తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం

## ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ప్రభుత్వం

## సన్న బియ్యం పంపిణీ చేసిన మంత్రి. జూపల్లి కృష్ణా రావు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** పేద ప్రజలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలి అనే ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లాలోని పాన్గల్ మండలంలో రేమద్దుల, కిస్టాపూర్ తాండా, గోప్లాపూర్, అన్నారం గ్రామంలో జాతీయ ఆహార ఉత్పత్తి కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు రేషన్ షాపు ద్వారా పేదలకు ఉచితంగా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే వాటిని తక్కువ ధరకు అమ్ముకునే వారని అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుల పై ఉచితంగా నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని పంపిణీ చేసే అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ కింద పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఎకరాకు 5000 ఉన్న రైతు భరోసా ను 6000 కు పెంచి రైతుల ఖాతాల్లో జమ చేయడం , రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ, 500 రూపాయలకే సిలిండర్, ఇందిరమ్మ ఇళు తదితర ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చడం జరిగిందన్నారు.

ప్రభుత్వం ఏర్పడినాటికి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పటి ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి పోయిందన్నారు. 65 సంవత్సరాల్లో 21 మంది ముఖ్యమంత్రి కేవలం 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయిందని వెల్లడించారు. ఈ అప్పులకు ప్రతినెల వడ్డీ చెల్లించడానికి 6,000 కోట్లు చెల్లించడం జరుగుతుందన్నారు. ఇన్ని ఆర్థిక బదులు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందజేయడం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రావడం జరిగింది అన్నారు. అర్హులైన వారికి మండలంలో ఎవరికైనా 2 లక్షల లోపు రుణమాఫీ కానీ వారు, 200 వరకు ఉచిత కరెంట్, 500కు సిలిండర్ రాని వారు దరఖాస్తులు ఇవ్వాలని, రాకపోవడానికి గల కారణాలు అధికారుల నుండి తెలుసుకొని అర్హత ఉంటే తప్పకుండా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు ఎవరికి లంచం ఇవ్వరాదని ప్రజలకు సూచించారు. కొల్లాపూర్ తాలూకాకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని జనాభా ప్రాతిపదికన అన్ని మండలాలకు గ్రామాలకు పంచడం జరుగుతుందని తెలియజేశారు. ఈసారి ఎవరికైన రాణిపక్షంలో మలి విడతలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎప్పటి నుంచో ఎంతో కష్టపడుతున్న ప్రభుత్వం నుంచి ఎన్ని ఆర్థిక సహకారాలు అందిస్తున్న ఇంకా పేదవారుగానే మిగిలిపోతున్నారని అందుకు గల కారణం విద్య, వైద్యం, ఫంక్షన్లకు ఖర్చు చేయడమేనని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉచితంగా పాఠాలు చెబుతున్నప్పటికీ ప్రైవేట్ పాఠశాలకు పంపించి వేల రూపాయలు నష్టపోతున్నారని, అదేవిధంగా ప్రైవేట్ ఆసుపత్రులకు, ఫంక్షన్ లకు ఖర్చు చేసి అప్పుల్లో మునిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మేలుకోవాలని, సరైన నిర్ణయం తీసుకొని ప్రతి రోజు గంట సేపు వ్యాయామం, మంచి భోజనం చేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. మండలంలో ఉన్న సమస్యలు అన్ని అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి. యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. డి ఆర్ డి ఓ ఉమాదేవి జిల్లా పౌరసరఫరాల అధికారి విశ్వనాథ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, పానగల్ తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో గోవిందరావు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యంతో లబ్ధిదారుల్లో సంబరాలు



## పేదలకు పట్టెడన్నం పెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం...

## తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం

## పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు.



రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నుండి అమలు చేస్తున్న సన్నబియ్యం పథకంలో భాగంగా పెద్దపల్లి మండలం పాలితం, కాసులపల్లి, అప్పన్నపేట, అందు గులపల్లి, రాఘవపూర్, రంగా పూర్, గౌరెడ్డిపేట, గుర్రాంపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు ఆయా గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల ఆకలి గోస తీర్చేందుకు దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చౌక ధరల దుకాణలలో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్థామని తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డుదారులకు ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. గత వానాకాలం నుండి సన్నవడ్లకు రైతులకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లించి ధాన్యం కొనుగోలు చేశామని చున్నారు. కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా ఇక నుంచి మేలురకం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా జరుగుతుందని, అవసరమైతే అదనపు షాపులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి రూ. 2 వేల 700 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడతామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న నాలుగేళ్ల కాలంలో నియోజకవర్గంలో దాదాపు 15 వేలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి ప్రజాపాలన చూసి ఓర్వలేక కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో కూడా బీజేపీ సన్న బియ్యం పంపిణీ చేసిందా అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప వైస్ చర్మన్ కూర మల్ల రెడ్డి, నూగిళ్ల మల్లయ్య, సింగల్ విండో చెర్మన్ చింతపండు సంపత్, సందవేణి రాజేందర్, అరె సంతూష్, ఏడల్లి శెంకర్, వెల్చాలా రాజయ్య, మండల సత్యనారాయణ రెడ్డి, ఆడెపు వెంకటేష్, గంట రామేశ్, కొమ్ము శ్రీనివాస్, సునీల్ గౌడ్, ముత్యాల నరేష్, అనిల్ యాదవ్, జెడల రాజు, బొక్కల సంతోష్, గౌస్, కొమ్ము కర్నాకర్, అభిలాష్, సుధాకర్ రెడ్డి, రాకేష్, లక్ష్మణ్, మహేందర్, అశోక్ నరేందర్, శ్రీనివాస్, మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ని కలిసిన ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల :** కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఐఏఎస్ ని శుక్రవారం న్యూఢిల్లీ లోని ఆయన కార్యాలయంలో నిజామాబాద్ ఎంపీ. ధర్మపురి అరవింద్ తో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులపై చర్చించారు. జగిత్యాల పట్టణం జిల్లాగా ఏర్పడ్డ తర్వాత జిల్లా కేంద్రం త్వరతగతిన నలువైపులా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తుందని జగిత్యాల పట్టణానికి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అత్యంత ఆవశ్యకంగా ఉందని, మురుగునీటి శుద్ధి ప్లాంటు అవసరం కూడా ఉందని 400 కోట్ల అంచనా తో డిపిఆర్(డీపీఆర్) తయారు చేయడం జరిగిందని వివరించారు. యూఐడీఎఫ్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్టిపి సీవరేజ్ ప్లాంటు కు నిధులు మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందని నిధులు మంజూరుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు మోరపల్లి సత్యనారాయణ రావు, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ఘనత





## లాభసాటి సాగు పై రైతులకు శిక్షణ.

## 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం.

## రాజీవ్ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు.

## శివ కిరణ్ గార్డెన్స్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం.

## పాల్గొన్న ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**అగ్నిధారన్యూస్, మంథని, ఏప్రిల్-04:** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం అని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ....నిరు పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ మాత్రమేనని తెలిపారు. ఉగాది నాడు సీఎం చేతుల మీదుగా పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు దారులకు అందరికీ ఇచ్చిన హామీ నిలబెట్టుకునే దిశగా పేదలకు సన్న బియ్యం సరఫరా ప్రారంభించామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ ఒక్కోక్కోటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పించామని, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ పేదలకు సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు ప్రారంభించ లేదని అన్నారు. ఆదనపు కలెక్టర్, ఎమ్మెల్యేలు, మంత్రులు తినే సన్న రకం బియ్యం నేడు పేదలందరికీ అందుతుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సన్న బియ్యం పంపిణీ లో ఎటువంటి పొరపాటు జరగడానికి వీలు లేదని, ప్రతి ఒక్క లబ్దిదారుడికి 6 కిలోల సన్న బియ్యం సరఫరాకు రేషన్ డీలర్లు కృషి చేయాలని అన్నారు. రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని మంత్రి తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు.

సోమనపల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాళ్ళ కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి చెన్నారకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలి అనే అంశం పై రైతులకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు కోసం జాబ్ మేళా నిర్వహించామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని, 50 వేల నుంచి 4 లక్షల వరకు సబ్సిడీ పై యూనిట్ల పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలు సదుపాయాలను ఉపయోగించుకొని ప్రజల జీవన ప్రమాణాలు పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల డిఎం, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ, పరిశ్రమల శాఖ జిఎం, మంథని డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు. కె డి సి చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ చిల్లీకి జియో గుర్తింపు

**వరంగల్ :** వరంగల్ చపాటా మిర్చికి జియోగ్రాఫికల్ ఐడెంటిటీ లభించింది. ఈ మేరకు భౌగోళిక గుర్తింపు సంస్థ (జియోగ్రాఫిక్ ఇండికేషన్స్ రిజిస్ట్రీ) సర్టిఫికెట్ ఇచ్చింది. దీంతో తెలంగాణ నుంచి 18వ ఉత్పత్తిగా చపాటా మిర్చి జీఐ ట్యాగ్ పొందినట్లయ్యింది. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట మిరప రైతు ఉత్పత్తిదారుల సంఘంతో పాటు మహబూబాబాద్ జిల్లా మల్యాలలోని జెన్నారెడ్డి వెంకటరెడ్డి హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త కె.భాస్కర్, శ్రీకొండా లక్ష్మన్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ సహకారంతో చపాట మిర్చికి భౌగోళిక గుర్తింపు లభించింది. 2022లోనే చెన్నైలోని ఇండియన్ పేటెంట్ సంస్థకు దరఖాస్తు చేశారు. దీంతో దాదాపు మూడేళ్లకు టపాట మిర్చికి ఆ సంస్థ జీఐ ట్యాగ్ సర్టిఫికేట్ జారీ చేయగా.. ఇకపై ప్రపంచ వ్యాప్తంగా మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. చపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గిరాకీ ఉంది. చపాట మిర్చి టమాట ఎరుపు రంగులో ఉండి, తక్కువ కారంతో ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటుంది. ఇందులో ఒలియోరెసిన్ ( మిరప నుంచి తీసే నూనే) కంటెంట్ 6.37 శాతం నుంచి 6.75 శాతం వరకు ఉండి ఘాటు తక్కువగా ఉంటుంది. ఈ ఆయిల్ ను ఇంటర్నేషనల్ ఫుడ్స్ తోపాటు ఖరీదైన స్వీట్లు, కాస్మోటిక్స్, వివిధ రకాల డ్రింక్స్, మెడిసిన్ తయారీలో దీనిని వినియోగిస్తున్నారు. దీంతోనే చైనా, యూకే, యూఎస్, జర్మనీతో పాటు ఇరత యూరోపియన్ కంట్రీల్లో మంచి డిమాండ్ ఉంది. ఈ చపాటా మిర్చి ఇదివరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నడికూడ మండలంలోనే ఎక్కువగా సాగయ్యేది. అక్కడి రైతులు సొంతంగా విత్తనాలు తయారు చేసి ఇతర ప్రాంతాల రైతులకు అందించడంతో ఉమ్మడి వరంగల్ తో పాటు కరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ పంటను సాగు చేస్తున్నారు. వాతావరణం అనుకూలంగా ఉండటం, బహిరంగ మార్కెట్ లో డిమాండ్ కూడా బాగానే ఉండటంతో రైతులు చాలావరకు చపాటా వైపు మొగ్గు చూపుతున్నారు. కాగా వరంగల్ జిల్లా దుగ్గొండ మండలంలోని తిమ్మంపేట రైతు ఉత్పత్తిదారుల సంఘంతో ఈ చపాటా మిర్చికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కినట్లయ్యింది. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామంలో దాదాపు 300 మంది రైతులు తిమ్మంపేట మిరప రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేసుకుని.. గ్రామంలో పండించిన మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చారు. ఇప్పుడు జీఐ ట్యాగ్ తో చపాటా మిర్చికి మరింత డిమాండ్ పెరగనుంది. ఫలితంగా రైతులకు కూడా మరింత లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి,



ములుగు జిల్లాల్లో దాదాపు 20 వేల మంది రైతులు చపాటా మిర్చి 6,738 ఎకరాలకుపైగా సాగు చేస్తుండగా.. తిమ్మంపేట రైతుల కృషితో ఈ చపాటా మిర్చికి మంచి గుర్తింపు దక్కినట్లయ్యింది. దీంతో రైతులు నేరుగా వివిధ రాష్ట్రాలు, దేశాలకు పంట ఉత్పత్తిని ఎగుమతి చేసుకునే అవకాశం కలిగినట్లయ్యింది. బహిరంగ మార్కెట్ లో ప్రస్తుతం చపాటా మిర్చి ధర కిలో రూ.300 వరకు ఉంది. జీఐ ట్యాగ్ వల్ల కిలోకు రూ.450 నుంచి రూ.500 వరకు ధర లభించనుంది. అంతేగాకుండా రైతులు తమ సొంత లోగో, బ్రాండ్ ఏర్పాటు చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేసే అవకాశం కలగడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# మోక్షజ్ఞ తొలి సినిమా కోసం రంగంలోకి మరో డైరెక్టర్ ఇప్పటికైన మోక్షం వచ్చినట్టేనా?




నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం నందమూరి అభిమానులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తున్నారు. ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో మోక్షజ్ఞ సినిమాను అనౌన్స్ చేసిన ఈ సినిమా షూటింగ్ పలు కారణాల వలన ఆగిపోయిందని తెలుస్తుంది. కారణాలు అయితే ఇప్పటి వరకు బయటకు రాలేదు. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తల ప్రకారం ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్ నుంచి ఔట్ అయ్యాడని, అందుకే సినిమా ఆగిపోయిందని టాక్ గట్టిగా వినిపించింది. కాని ఇంత వరకూ అఫీషియల్ గా మాత్రం ఏ విషయం బయటకు రాలేదు. మోక్షజ్ఞ కోసం డైరెక్టర్ వెంకీ అట్లూరి ఓ మంచి కథను రెడీ చేశారని తెలుస్తోంది. ఈ కథ బాలయ్య కూడా విన్నారని ..దాంతో వెంకీతో మోక్షజ్ఞ సినిమా ఫిక్స్ అయినట్టు సమాచారం. మరోవైపు బాలయ్య సూపర్ హిట్ మూవీ ఆదిత్య 369 సీక్వెల్ తో మోక్షజ్ఞ.. హీరోగా ఎంట్రీ ఇస్తారని అప్పట్లో ప్రచారం జరిగింది. తాజాగా ఆ విషయంపై ఆదిత్య 369 డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు స్పందించారు. తమ మూవీ సీక్వెల్ కోసం అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. అందుకే స్క్రిప్ట్ కూడా సిద్ధం చేశాం. ఆదిత్య 369 సీక్వెల్ తో బాలయ్య.. మోక్షును ఇండస్ట్రీకి పరిచయం చేయాలని అనుకుంటున్నారు. ఎప్పటికైనా సీక్వెల్ చేయాలని మాత్రం బాలయ్య మనసులో ఉంది. అంటే సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ఆదిత్య 369 సీక్వెల్ ఉంటుందని అర్థమవుతుంది. అయితే వెంకీ అట్లూరి మోక్షజ్ఞ కోసం ప్రత్యేకంగా ఒక స్టోరీ సిద్ధం చేసినట్లు సమాచారం. బాలకృష్ణ కూడా ఈ సినిమా స్టోరీ వినాలనుకుంటున్నారని, కథ నచ్చితే వెంటనే సినిమా షూటింగ్ పనులు ప్రారంభం అవుతాయని తెలుస్తుంది. ఈ సినిమాలో మోక్షజ్ఞ లవర్ బాయ్ పాత్రలో కనిపించబోతున్నారని సమాచారం. ఇలా మోక్షజ్ఞ సినిమాకు సంబంధించి తరచూ ఏదో ఒక వార్త వస్తున్నప్పటికీ ఆయన ఏ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తారనేది సస్పెన్స్‌గా మారింది.






## ఓటీటీలో తమిళ హిట్ సినిమా.. తెలుగులో స్ట్రీమింగ్

కోలీవుడ్‌లో తెరకెక్కిన 'పెరుసు' సినిమా ఎవరూ ఊహించని విధంగా విజయం సాధించింది. ఇప్పుడు ఈచిత్రం ఓటీటీలో విడుదల కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇందులో నటుడు వైభవ్‌తో పాటు సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నిహారిక కీలక పాత్రలలో మెప్పించారు. ఆపై సునీల్ రెడ్డి, బాల శరవణన్, రెడిన్ కింగ్స్‌లీ, చాందిని తమిళరసన్ నటించారు. 'టాంటిగో' (శ్రీలంక చిత్రం) ఆధారంగా 'పెరుసు' మూవీని దర్శకుడు ఇళంగో రామ్ తెరకెక్కించారు. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్, బవేజా స్టూడియోస్, ఎంబర్ లైట్ స్టూడియో సంయుక్తంగా నిర్మించాయి. మార్చి 14న కోలీవుడ్‌లో మాత్రమే విడుదలైన పెరుసు చిత్రం మంచి విజయాన్ని దక్కించుకోవడమే కాకుండా విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకుంది. కథ తెగనచ్చేసిందంటూ నెటిజన్లు పోస్ట్‌లు పెట్టారు. థియేటర్ రన్ పూర్తి చేసుకున్న పెరుసు ఏప్రిల్ 11న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు రానుంది. తమిళ్, తెలుగు,

## జి.డి. నాయుడు బయోపిక్‌లో శివానీ రాజశేఖర్

ఆర్. మాధవన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమాకు 'జి.డి.ఎన్' అనే టైటిల్‌ను ఇప్పటికే ఖరారు చేశారు. భారత ప్రముఖ ఇంజనీరు జి.డి. నాయుడు జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో రాజశేఖర్, జీవితల కుమార్తె కూడా నటిస్తున్నారు. 'ఎడిసన్ ఆఫ్ ఇండియా, మిరాకిల్ మేన్, వెల్త్ క్రియేటర్ ఆఫ్ కోయంబత్తూరు' వంటి పేర్లను గడించిన గోపాల స్వామి దొరైస్వామి నాయుడు షార్ట్‌గా జి. డి. నాయుడు అని కూడా అంటారు. ఇప్పుడు ఆయన జీవితం ఆధారంగా 'జి.డి.ఎన్' మూవీ తెరకెక్కుతోంది. ఈ బయోపిక్‌కు కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ లోగోను మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేశారు. ప్రియమణి, జయరాం, యోగిబాబు ఇతర ప్రధాన పాత్రల్లో నటించనున్నట్లుగా మేకర్స్ వెల్లడించారు. జీడీ నాయుడు బయోపిక్‌లో టాలీవుడ్ హీరోయిన్ శివానీ రాజశేఖర్ కూడా నటించనుంది. ఇందులో మాధవన్‌తో పాటుగా బిగ్ స్క్రీన్‌పై ఆమె కనిపించనున్నారు. త్వరలో ఈ మూవీ సెట్స్ మీదకు వెళ్తుండటంతో ఏర్పాట్లు స్పీడ్‌గా చేస్తున్నారు. కోయంబత్తూరుకు చెందిన జి.డి నాయుడు కేవలం మూడో తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు. కానీ, ఆటోమొబైల్, అగ్రికల్చర్, టెక్స్‌టైల్, ఫొటోగ్రఫీ వంటి సెక్టార్స్‌లో కొన్ని పరికరాల ఆవిష్కరణలు చేశారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ ఫీల్డ్‌లో విప్లవం సృష్టించారని చెప్పవచ్చు. భారతదేశంలో మొట్టమొదటి ఎలక్ట్రిక్ మోటార్‌ను రూపొందించింది ఆయనే కావడం విశేషం. అందుకే ఆయన్ను ఎడిసన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. 1893లో జన్మించిన ఆయన 1974లో మరణించారు. ఈ మధ్యకాలంలో మాధవన్ నటిస్తున్న రెండో బయోపిక్ ఇది. ఇస్రో మాజీ శాస్త్రవేత్త నంబి నారాయణన్ జీవితం ఆధారంగా 'రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్' సినిమా (2022)లో నటించడంతో పాటు డైరెక్షన్ కూడా చేసి మెప్పించారు మాధవన్. ఈ సినిమాకు జాతీయ అవార్డు వచ్చింది. ఇప్పుడు మళ్లీ మరో బయోపిక్‌లో మాధవన్ నటిస్తుండటం విశేషం. మరి... వెండితెరపై మిరాకిల్ మేన్‌గా మాధవన్ ఏ స్థాయిలో ప్రేక్షకులను మెప్పిస్తారో చూడాలి.






## '14 రోజులు గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో' చిక్కుకుపోతే.. ఓటీటీలోకి వచ్చేసిన మూవీ.!

తెలుగు యువ నటులు అంకిత్ కొయ్య, శ్రియా కొంతం జంటగా రూపొందిన రొమాంటిక్ లవ్‌స్టోరీ '14డేస్ గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో'. ఈ సినిమాకు శ్రీహర్ష దర్శకత్వం వహించగా.. సత్య నిర్మించాడు. మార్చి 07న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో నడిచింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ ప్రస్తుతం ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. హర్ష (అంకిత్ కొయ్య) ఎప్పుడు ఫిల్మ్ మేకర్ అవ్వాలని కలలు కంటూ ఉంటాడు. అయితే ఈ క్రమంలోనే హర్షకి ఒక డేటింగ్ యాప్‌లో ఆహాన (శ్రియ కొంతం) అనే అమ్మాయి పరిచయం అవుతుంది. ఇద్దరి స్నేహం కాస్తా ప్రేమగా మారుతుంది. ఆహాన తల్లిదండ్రులు ఒక రోజు పెళ్లికి వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేరని హర్షను తన ఇంటికి రమ్మని ఆహ్వానిస్తుంది. అలా తన గర్ల్‌ఫ్రెండ్‌ను కలవడానికి వెళ్లిన హర్షకు అదే ఇంట్లో 14 రోజులు ఉండాల్సి వస్తుంది. ఆహాన తల్లిదండ్రులకు, తాతకు తెలియకుండా హర్ష ఆ ఇంట్లో అన్ని రోజులు ఎలా గడిపాడు? హర్షను దాచడంలో ఆహాన ఎలాంటి కష్టాలు పడింది? పెళ్లికి వెళ్లిన ఆమె తల్లిదండ్రులు ఎందుకు అనుకోకుండా త్వరగా తిరిగి వచ్చారు? ఆహానకు ఎదురైన మరో సమస్య ఏమిటి? ఆ సమస్య నుంచి ఆహాన, హర్ష ఎలా తప్పించుకున్నారు అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ఈ సినిమాను తప్పక

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com